మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 252
పేజీలు : 3

శనివారం -11 ఏప్రిల్, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ





# లేఖల పంచాయితీ నిధుల దుర్వినియోగం



కొందరు నేతల చేతివాటంపై అభయ్ పాటిల్ నిజాన్ని వెలికి తీసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో గద్దెనెక్కాలంటే జాతీయ నాయకత్వానికి సరైన నివేదిక పంపించాలని విజ్ఞప్తి చేశారు.

## నాయకుల తీరుపై కమలం శ్రేణుల విస్మయం

### రాష్ట్ర బీజేపీలో భారీ ప్రక్షాళన..?

**టి మీడియా, ఏప్రిల్ 10,హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణ బీజేపీలో అసలు ఏం జరుగుతోంది? ఒకవైపు లేఖల పంచాయితీ, మరోవైపు మున్సిపల్ ఎన్నికల నిధుల దుర్వినియోగంపై దుమారం నడుస్తోంది. ఈ పరిణామాల పట్ల కాషాయ శ్రేణులు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. బీజేపీలో జరుగుతున్న పరిణామాలపై రాజ్యాంగ పదవిలో ఉన్న ప్రముఖ వ్యక్తి సైతం మోదీ, అమిత్‌షాకు నివేదిక పంపినట్లు సమాచారం. రాష్ట్ర పార్టీ తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న జాతీయ నాయకత్వం, ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత భారీ ప్రక్షాళన చేయనున్నట్లు తెలుస్తోంది.

**పార్టీ ప్రతిష్ఠను దిగజార్చుతున్నారనే ఆరోపణలు**

దక్షిణాదిలో పాగా వేయాలని లక్ష్యంగా పెట్టుకున్న కాషాయ పార్టీ, తెలంగాణను గేట్ వేగా పెట్టుకుంది. తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగురవేసి, దక్షిణాదిలో పట్టు బిగించాలని భావిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 8 మంది ఎమ్మెల్యేలు, తర్వాతి లోక్‌సభ ఎన్నికల్లో 8 మంది ఎంపీలతో సత్తా చాటింది. ఇలాంటి తరుణంలో తాజా పరిణామాలు పార్టీకి తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నాయనే భావన కార్యకర్తల్లో నెలకొంది. నాయకుల మధ్య నివురుగప్పిన నిప్పులా ఉన్న విభేదాలకు తోడు ఆధిపత్య ధోరణితో ఒకరిపై మరొకరు అధిష్టానానికి ఫిర్యాదు చేసుకుని పార్టీ ప్రతిష్ఠను దిగజార్చుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**నాయకుల మధ్య విభేదాలు**

'బీజేపీ అంటేనే నాలుగు స్తంభలాట. నలుగురిదే పెత్తనం' అనేది ప్రచారంలో ఉంది. ఈ నలుగురే పార్టీలో ఎవరినీ ఎదగనివ్వరని ఏకంగా కాషాయ శ్రేణులే గుసగుసలాడుతున్నాయి. ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి పలువురు ప్రముఖ నేతలు కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. ఇక్కడే సమస్య వచ్చి పడింది. పాత, కొత్త మధ్య సఖ్యత కుదరడం లేదు. నాయకుల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. కేంద్రమంత్రి బండి సంజయ్, ఈటల రాజేందర్ పరస్పరం బాహాటంగానే విమర్శలు చేసుకున్నారు.



**ఈ అంశాలపై పార్టీలో చర్చ**

పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశమై ఓ కేంద్రమంత్రికి వ్యతిరేకంగా సంతకాలు సేకరించి దిల్లీకి లేఖ పంపినట్లు పార్టీలో జోరుగా చర్చ నడుస్తోంది. ఈ వ్యవహారంపై అధిష్ఠానం ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. తాజాగా మున్సిపల్ ఎన్నికల్లో నిధుల దుర్వినియోగంపై తీవ్ర దుమారం నడుస్తోంది. మున్సిపల్ ఎన్నికల కోసం జాతీయ నాయకత్వం పంపిన సొమ్మును పార్టీ సక్రమంగా ఖర్చు చేయలేదని రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ అభయ్ పాటిల్ తేల్చినట్లు జోరుగా చర్చ నడుస్తోంది. అభ్యర్థులకు ఇవ్వకుండా నిధుల్లో చేతివాటం, ఇంకొంత తిరిగి పంపడంపై జాతీయ నాయకత్వం గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది.

**వచ్చే ఎన్నికల్లో సరైన నివేదిక ఇవ్వాలని విజ్ఞప్తి**

ఎన్నికల నిధుల దుర్వినియోగంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సైతం పార్టీ రాష్ట్ర నాయకత్వంపై తీవ్ర విమర్శలు సంధించారు. అధిష్ఠానం పంపిన నిధుల స్వాహా గురించి ఇదివరకే తాను చెప్పానని ఓ ప్రకటనలో గుర్తు చేశారు. ఎన్నికల నిధుల్లో

### నివేదికలో ఏముందంటే?

రాష్ట్ర బీజేపీలో జరుగుతున్న పరిణామాలపై రాజ్యాంగబద్ధ పదవిలో కొనసాగుతున్న ప్రముఖ వ్యక్తి సైతం మోదీ, అమిత్ షాకు నివేదిక పంపించినట్లు సమాచారం. నాయకుల మధ్య విభేదాలు, సమన్వయ లోపం ఉన్నట్లు నివేదికలో చెప్పినట్లు తెలుస్తోంది. కొంతమంది ఎమ్మెల్యేలు అధికార పార్టీకి కొమ్ముకాసేలా అసెంబ్లీ సమావేశాల్లో వ్యవహరించినట్లు నివేదికలో పొందుపరిచినట్లు సమాచారం. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత జాతీయ నాయకత్వం రాష్ట్ర పార్టీలో భారీ ప్రక్షాళన చేయనున్నట్లు తెలుస్తోంది.






## డీజీపీ ముందు లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు

- 11 మంది పీఎల్‌జీఏ బెటాలియన్ సభ్యులు

**టి మీడియా, ఏప్రిల్ 10,హైదరాబాద్ బ్యూరో :**

మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. డీజీపీ ఎదుట 42 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 11 మంది పీఎల్?జీఏ బెటాలియన్? సభ్యులు ఉన్నారు. బెటాలియన్ కమాండర్ సోది కేశాలు లొంగుబాటును పోలీసులు కీలకంగా భావిస్తున్నారు. లొంగిపోయిన మావోయిస్టులు ఆయుధాలను పోలీసులకు సరెండర్ చేశారు. వీటిలో ఏకే47 సహా పలు అధునాతన ఆయుధాలున్నట్లుగా సమాచారం. లొంగిపోయిన వారిలో ఎక్కువమంది ఛత్తీస్?గఢ్? క్యాడర్?కు చెందిన మావోయిస్టులు ఉన్నట్లుగా తెలిసింది. ఛత్తీస్?గఢ్?లో కూంబింగ్ పెరగడంతో మావోలు తెలంగాణ పోలీసులను ఆశ్రయించి లొంగిపోయారు.

**మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ**

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు ఉన్నారని వెల్లడించారు. అధికశాతం మంది ఛత్తీస్?గఢ్? ప్రాంతానికి చెందినవారున్నారని తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాస ప్యాకేజీలను అందిస్తామని శివధర్? రెడ్డి పేర్కొన్నారు. మొత్తం రూ.1.93 కోట్లను అందజేస్తున్నామని వివరించారు. జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులకు సీఎం ఆదేశాల మేరకు ఆరోగ్యకార్డులను అందజేస్తామన్నారు. గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయారని శివధర్ రెడ్డి తెలిపారు.

**మిగిలిన వారు కూడా లొంగిపోవాలి**

తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు మావోయిస్టు సెంట్రల్? కమిటీలో 11 మంది ఉండేవారని ప్రస్తుతం ఆ సంఖ్య రెండుకు పడిపోయిందని శివధర్ రెడ్డి తెలిపారు. స్టేట్?కమిటీ మెంబర్లు 24 ఉంటే ప్రస్తుతం ఆసంఖ్య రెండుకు పడిపోయిందన్నారు. ఆర్?సీఎంలు ఇద్దరు ఉండే ఒకరు అట్లానే ఉన్నారని వివరించారు. డివిజన్? కమిటీ సెక్రటరీ మెంబర్ స్థాయిలో ఉన్నవారు 36 మంది ఉంటే ఆ సంఖ్య ఒకటికి వచ్చిందని వివరించారు. దళ సభ్యులు 30 మంది ఉండేవారని ప్రస్తుతం ఎవరూ లేరని వివరించారు.

**లొంగిపోయిన వారికి రివార్డులను అందజేత**

తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే పునరావాస ప్యాకేజీ కింద రాష్ట్ర కమిటీ సభ్యులకు రూ.20 లక్షలు, డివిజనల్ కమిటీ కార్యదర్శికి రూ.8 లక్షలు, మెంబర్?కు రూ.5లక్షలు ఏరియా కమిటీ మెంబర్?కు రూ.4లక్షల ఇస్తున్నామన్నారు. కేంద్రహోంశాఖ మార్గదర్శకాల ప్రకారం జనజీవన స్రవంతిలోకి ఆయుధాలతో లొంగిపోయిన ఎల్?ఎంజీకి రూ.5 లక్షలు, ఏకే-47 తీసుకువస్తే రూ.4లక్షలు, ఎస్?ఎల్ఆర్?కు రూ.2లక్షలు రివార్డుల రూపంలో మొత్తం 42 మందికి రూ.1.93 కోట్లను అందిస్తామన్నారు.

**మావోయిస్టు ఉద్యమం ముగిసినట్టేనా**

తెలంగాణలో మావోయిస్టుల ప్రాబల్యం పూర్తిగా తగ్గిందని పోలీసులు చెబుతున్నారు. ఆపరేషన్? కగార్? ప్రభావంతో అనేక మంది ఎన్?కౌంటర్లలో ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమంది ఆ పార్టీ నేతలు అడవి వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. దీంతో మావోయిస్టు పార్టీ బలహీనపడింది. ఆ పార్టీ అగ్రనేతలు ఇటీవల పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారిపై ఉన్న రివార్డులను ప్రభుత్వం అందజేసింది. కర్రెగుట్టల్లో భద్రతా బలగాలు జల్లెడ పట్టడంతో మావోయిస్టులకు పెద్ద ఎదురుదెబ్బతగిలింది. క్రమక్రమంగా మావోయిస్టు పార్టీ బలహీన పడింది. తాజాగా మరో 42 మంది లొంగిపోవడంతో ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది.

## మీతో కలిసి పనిచేయమని దేవుడే పంపించాడు

- ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌ను కలిసిన జీవన్‌రెడ్డి

**టి మీడియా, ఏప్రిల్ 10,ఎర్రవల్లి:**

బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఎర్రవల్లి నివాసం వేదికగా ఈ భేటీ జరిగింది. ఇటీవలే కాంగ్రెస్ పార్టీని వీడిన ఆయన బీఆర్ఎస్? పార్టీలో చేరుతున్నట్లుగా నిన్న ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటన తర్వాత తొలిసారిగా కేసీఆర్‌తో భేటీ అయ్యారు. సమావేశంలో జీవన్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో జీవన్? రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు కేటీఆర్?, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భేటీ సందర్భంగా భవిష్యత్? కార్యచరణతో పాటు పలు రాజకీయ అంశాలు చర్చకు వచ్చాయి.



**జీవన్‌రెడ్డిని ఆహ్వానించిన కేసీఆర్**

కాగా జీవన్ రెడ్డిని అనునయిస్తూ, అప్యాయంగా దగ్గరికి తీసుకున్న కేసీఆర్, శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం ఇచ్చి ఆహ్వానించారు. భేటీ సందర్భంగా కేసీఆర్?, జీవన్?రెడ్డి మధ్య పలు రాజకీయ అంశాలు చర్చకు వచ్చినట్లుగా సమాచారం. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

**జగిత్యాల సభలో బీఆర్ఎస్‌లో చేరనున్న జీవన్ రెడ్డి**

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్? పార్టీలో చేరికకు మూహుర్తం ఖరారైంది. ఈ నెల 20వ తేదీ లోపు జగిత్యాలలో నిర్వహించనున్న బహిరంగ సభా వేదికగా ఆయన గులాబీ కండువా కప్పుకోనున్నారు. ఈ మేరకు కేసీఆర్?తో జరిగిన సమావేశంలో నిర్ణయించారు. ఎర్రవల్లిలోని కేసీఆర్? నివాసానికి చేరుకున్న జీవన్ రెడ్డికి కేటీఆర్?తో పాటు, మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు స్వాగతం పలికారు. ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్? ప్లీనరీ కంటే ముందే కేసీఆర్? సమక్షంలో జీవన్ రెడ్డి పార్టీలో చేరుతారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.


**కాంగ్రెస్ తెలంగాణపై పట్టుకోల్పోయింది**

మాజీ సీఎం కేసీఆర్?తో జీవన్?రెడ్డి ఐదు గంటల పాటు సమావేశమయ్యారు. అనంతరం జీవన్?రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై పట్టుకోల్పోయిందని విమర్శించారు. ఒకప్పుడు పీసీసీ చెప్పినట్లుగా సీఎం నడుచుకునేవారని కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి చెబితే పీసీసీ అమలు చేస్తోందన్నారు. త్వరలోనే జగిత్యాలలో భారీ బహిరంగ సభ పెట్టి కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరతానని జీవన్?రెడ్డి తెలిపారు. పీసీసీ తప్పు చేసి ఆ నింద ఏఐసీసీపై వేస్తోందన్నారు.తనకు 14 సార్లు బీ-ఫామ్ ఇచ్చారంటే అది తన సమర్థతతోని మాత్రమేనని జీవన్?రెడ్డి అన్నారు. కంటెంట్? ఉన్న నాయకుడిని అయినందువల్లే కాంగ్రెస్ తనకు టికెట్ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తిరోగమనంలో పయనిస్తుందని జీవన్? రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్? రావాలి అని ప్రజల్లో చర్చ మొదలైందన్నారు. మిగిలిన రెండున్నరేళ్లు అయినా ప్రభుత్వం బాగా పనిచేయాలని కోరుకుంటున్నట్లుగా వెల్లడించారు.

## పర్యాటకులతో వెళ్తున్న పడవ బోల్తా

- 10 మంది మృతి

**టి మీడియా, ఏప్రిల్ 10,మథుర :**



ఉత్తర్‌ప్రదేశ్‌లోని మథుర జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. పర్యాటకులతో వెళ్తున్న పడవ బోల్తా పడటంతో 10 మంది మృతి చెందగా, పలువురు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. బృందావన్‌లోని యమునా నదిలో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. గల్లంతైన వారిని కాపాడేందుకు సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. కాగా, పడవలో 25 మంది ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే చనిపోయిన వారి మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు, ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ వేదికగా తెలిపారు.మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారని బృందావన్ జాయింట్ హాస్పిటల్ వైద్య అధికారులు వెల్లడించారు. అయితే, ఈదురు గాలుల కారణంగానే మధ్యలో పడవ ఊగిసలాడిందని ప్రత్యేక సాక్షులు తెలిపారు. ఆ తర్వాత సమీపంలో ఉన్న వంతెనను ఢీకొనడంతో పడవ ఒక్కసారిగా బోల్తా పడిందని చెప్పారు. మరోవైపు, విషయం తెలుసుకున్న రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్), జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. వీరితో పాటు సుమారు 50 మంది స్థానిక డైవర్లు కూడా రెస్క్యూలో పాల్గొన్నారు.

**సహాయ చర్యలు వేగవంతం చేయాలి : యూపీ సీఎం** ఈ ఘటనపై ఉత్తర్?ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధికారులు సంఘటనా స్థలానికి వెంటనే చేరుకుని, సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే ఈ దురదృష్టకర ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తగిన పరిహారం అందేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ ప్రమాద ఘటనపై ఆగ్రా జోన్ ఏడీజీ అనుపమ కులశ్రేష్ఠ మీడియాతో మాట్లాడారు. ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్? కొనసాగుతోందన్నారు. పడవలో సుమారు 25-27 మంది ఉన్నారని, అయితే కచ్చితమైన సంఖ్య ఇంకా తెలియరాలేదు చెప్పారు. రెస్క్యూ ఆపరేషన్‌లో ఇప్పటివరకు 13 మందిని సురక్షితంగా రక్షించామని పేర్కొన్నారు. గల్లంతైన వారికోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు.



## హర్మూజ్‌పై ఇరాన్ కొత్త ప్లాన్

- యుద్ధం ముగియలేదని సంకేతాలు
- మొజ్తాబా ఖమేనీ ప్రకటన

**టి మీడియా, ఏప్రిల్ 10, ఢిల్లీ బ్యూరో :**

పశ్చిమాసియాలో పరిస్థితులు ఇంకా ఉద్రిక్తంగానే కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి చుట్టూ పరిణామాలు మరింత ప్రాధాన్యత

3లో..

# సామ్రాజ్యవాదానికి ఘోరమైన ఓటమి

- ట్రంప్ దురహంకారానికి సరైన గుణపాఠ
- సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం

**టీ మీడియా , ఏప్రిల్ 11, ఖమ్మం:**
సామ్రాజ్యవాద అహంకారంతో ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చాలాయించడానికి, ప్రపంచ వనరులను దోపిడీ చేయడానికి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దాడులు చేశాయని, సామ్రాజ్యవాదరంకారంలో ఇరాన్ నాగరికతను ఒక్క రాత్రిలో సర్వనాశనం చేస్తామని, రాతి యుగానికి మళ్లీ ఇరాన్‌ను తీసుకువెళతానని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అహంకారానికి తగిన గుణపాఠం చైనా సాంకేతిక సహకారంతో ఇరాన్ చెప్పిందని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం ఖమ్మం బోడేపూడి భవనంలో సిపిఐ(ఎం) జిల్లా స్థాయి ప్లీనం మాచర్ల భారతి అధ్యక్షతన జరిగింది. ఈ ప్లినంకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఇరాన్ పాలకవర్గం మీద అమెరికా అధ్యక్షుడు ట్రంపుకు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకూ కక్ష ఉన్నా, తమకు అనుకూలంగా ఇరాన్ పాలన చేయకపోయినా, అక్కడి మత ప్రేరిత పాలనా పద్ధతులు నచ్చకపోయినా, ఇరాన్ ప్రభుత్వాన్ని ఉంచాలా, దించాలా అన్నది అక్కడి పాలన ఫలితాలను అనుభవించే ప్రజలే నిర్ణయించుకోవాలని, ఆ హక్కుని హరించే అధికారం మరో దేశానికి ఉండకూడదని అన్నారు. ఇరాన్ పాలకవర్గం తమకు పాదాక్రాంతం కాకపోతే ఆ దేశ నాగరికతనే నాశనం చేస్తామంటూ ఆనాటి హిట్లర్ లాగా ట్రంపు హెచ్చరికతో ప్రపంచ దేశాలతో పాటు అమెరికా వ్యాప్తంగా ఆందోళనలు




జరిగాయని తెలిపారు. చైనా సాంకేతిక సహకారంతో బలవంతుడిపై బలహీనుడు చేసిన యుద్ధంలో ప్రపంచ పోలీస్, అత్యంతఆర్థిక శక్తి కలిగిన అమెరికాను ఎదిరించి ఇరాన్ నిలిచిందని అన్నారు. వియత్నాం యుద్ధం అనుభవాలను ట్రంపు తెలుసుకోవాలని, కమ్యూనిస్టుల పాలనలో ఉన్న ఉత్తర వియత్నాంలో 9 లక్షల మంది సైనికులు చనిపోతే అమెరికా మద్దతుతో పాలన సాగిన దక్షిణ వియత్నాంలో 1,85,000 మంది మరణించారు. వియత్నాం పౌరులు 20 లక్షల దాకా చనిపోయారు. యుద్ధానికి మద్దతుగా దక్షిణ కొరియా, ఫిలిప్పీన్స్, థాయిలాండ్, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్ సైన్యాలను అమెరికా రంగంలోకి దించిందని గుర్తు చేశారు. 20 ఏళ్లపాటు వియత్నాంలో అమెరికా యుద్ధం చేసిందని, చివరికి ఏమీ చేయలేక 1973లో సైన్యాలను వెనక్కి రప్పించుకోవాల్సి వచ్చిందని, తమ ప్రభుత్వం సాగిస్తున్నది ధర్మయుద్ధం కాదని అమెరికా విద్యార్థులూ యువకులూ వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేశారని తెలిపారు. రాజకీయ సంకల్ప బలం, జాతీయవాదం కలగచేసే ప్రేరణ, ప్రాణాలొడ్డే త్యాగనిరతి ఉన్న ప్రజల ముందు ఆయుధబలం అంతిమంగా ఓడిపోతుందని నాడు వియత్నాం చరిత్ర, నేను ఇరాన్ యుద్ధం నిరూపించిందని అన్నారు. ఇరాన్ అనూహ్య సమరశీలతను ప్రదర్శించిందని. అమెరికా, ఇజ్రాయెల్‌ల ఏకపక్ష యుద్ధానికి నాటో దేశాలు సైతం సహాయనిరాకరణ చేయటం ఇరాన్‌కు నైతిక విజయం అన్నారు. చైనా, రష్యా అండతో అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదంపై ఇరాన్ విజయం సాధిస్తే, అంతర్జాతీయ రాజకీయాలలో భారత్ తాన ప్రాముఖ్యతను కొల్పోయిందని విమర్శించారు. అమెరికా చెప్పింది చేసే దుర్మార్గపు అలవాటు ఉన్న మోడీ పాలనలో భారత దేశం తన స్థాయి దిగజారిందని, పాకిస్థాన్ మధ్యవర్తిత్వం నడిపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు,బండి రమేష్, వై విక్రమ్, బుగ్గవీటి సరళ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బొంతు రాంబాబు, భూక్య వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, మడుపల్లి గోపాల్ రావు జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన నీతీశ్ కుమార్

**టి మీడియా, ఏప్రిల్ 10, ఢిల్లీ బ్యూరో :**
బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంటు భవనంలో రాజ్యసభ ఛైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నీతీశ్ హిందీలో ప్రమాణం చేయగా ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రులు జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, అర్జున్ రామ్ మేఘవాల్‌తో పాటు జేడీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్ సహా తదితరులు హాజరయ్యారు. నీతీష్ కుమార్ రాజ్యసభకు ఎన్నుకోవడంతో బిహార్‌లో దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఆయన ప్రస్థానం ముగిసినట్లే అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 14న చీ.ఐ.ూా కూటమి బిహార్‌కు కొత్త సీఎంను ఎన్నుకోనుంది. ఈ మేరకు ప్రస్తుతం ఉపముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరిని సీఎం పదవి వరించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- వాకిటి శ్రీధర్

**టీ మీడియా, ఏప్రిల్ 10, వనపర్తి బ్యూరో :**
ముదిరాజుల డిమాండ్లు పరిష్కరించాలని అసెంబ్లీ ముట్టడి సందర్భంగా శుక్రవారం వనపర్తిలో వాకిటి శ్రీధర్ జిల్లా బారసా అధికార ప్రతినిధిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ముదిరాజ్ మత్స్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ముదిరాజులను బీసి -డి నుండి బీసి-ఎ లోకి మార్చాలి.కోకాపేటలో ముదిరాజులకు కేటాయించిన భూమి విషయంపై ఏర్పాటు చేసిన ట్రస్టును రద్దు చేయాలి.ఆ భూమిని ముదిరాజ్ జాతికి అంకితం చేయాలి. మత్స్యశాఖకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు, ళరాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ పేరుతో విడుదల చేసిన నిధులు, ఈ నిధుల దుర్వినియోగంపై పూర్తి స్థాయి విచారణ జరపాలని కోరారు.




## రైతాంగాన్ని బిఆర్ఎస్ పార్టీ తప్పుదోవ పట్టిస్తోంది

- ప్రజలకు అంతిమంగా మేలు చేసేది కాంగ్రెస్ పార్టీనే

**టీ మీడియా, ఏప్రిల్ 10, వనపర్తి బ్యూరో :**
రైతాంగాన్ని , ప్రజలను బిఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారాలతో తప్పుదోవ పట్టిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి, తెలంగాణ సంపద అంత దోచుకుని ఫామ్ హౌస్ కట్టుకున్న నీచ సంస్కృతిని బిఆర్ఎస్ తీసుకొచ్చిందని విమర్శించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్యలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్, తిరుపతయ్య లు మాట్లాడుతూ ఏదుల రిజర్వాయర్ నుంచి ఒక్క నీటి చుక్క కూడా వనపర్తి నియోజకవర్గం రైతాంగానికి రాదని తెలిసి కూడా ప్రతిపాదించి , రిజర్వాయర్ నిర్మిస్తే వచ్చే లాభాల కోసం ప్రాకులాడారు గానీ, ఏనాడైనా రైతాంగం కోసం ఒరగబెట్టింది ఏంటో తెలియజేయాలని డిమాండ్ చేశారు. నిన్న జరిగిన గొల్లపల్లి -చీర్కపల్లి రిజర్వాయర్ వద్ద బిఆర్ఎస్ నాయకుల అనుచరులు, వారు పురమాయించిన కొందరు లాపేక్ష కోసం దీక్ష




చేపట్టింది ప్రజలందరూ గమనిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ హాయంలో జరగని రిజర్వాయర్ నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వ చేస్తుంటే కళ్ళు మండి అసత్య ప్రచారాలకు తీరలేపేరని మండిపడ్డారు.

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి చేసిన కాంట్రాక్టు పనులకు తక్కువ సమయంలో పనులను త్వరగతిన పూర్తి చేశారని ప్రశంసించింది ఆనాటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు కాదని ప్రశ్నించారు. అప్పుడు నచ్చిన మేఘారెడ్డి పై నిరాధారణమైన మాటలు బిఆర్ఎస్ నాయకులు మానుకోవాలి డిమాండ్ చేశారు.

దీక్షను విరమింప చేసేందుకు వచ్చిన హరీష్ రావు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిలు బహిరంగ సభలో గొల్లపల్లి- చీర్కపల్లి రిజర్వాయర్ ప్రస్తావన ఎంత మాత్రం మాట్లాడారో ప్రజానికమందరు గమనించారని గుర్తు చేశారు. గొల్లపల్లి చీర్కపల్లి పరిధిలో ఉన్న 200 ఎకరాల భూమిని టిఆర్ఎస్ నాయకులు కబ్జా చేసిన విషయం గుట్టు రట్టైందని అందుకోసమే వారికి ప్రయోజనం లేకుండా పోతుందని రిజర్వాయర్ పేరుపై రాజకీయం చేస్తున్నారని అన్నారు. నష్టపోయిన రైతాంగానికి అందరికీ పరిహారం చెల్లించి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాటి నుంచి నేటి వరకు ఎన్నో ప్రాజెక్టు చేపట్టిన, ఎన్నో సంక్షేమం చేపట్టిన నైతికతతోనే పనిచేస్తుంది అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వాల్యానాయక్, మండల అధ్యక్షులు రవి కిరణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎత్తం రవి, పలువురు పాల్గొన్నారు.



## అమృత్ 2.0 పనులు పరిశీలించిన ఎంపీ

**టీ మీడియా ,ఏప్రిల్ 11, ఆత్మకూర్:**
వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలోని చెర్ల పరమేశ్వర స్వామి దేవాలయ చెరువు సుందరీకరణ కోసం అమృత్ 2.ఉ పథకం ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ .ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ అనుకున్న సమయానికి పనులను పూర్తి చేయాలనీ అలాగే ఈ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా 60% ఉన్నప్పటికీ ప్రోటోకాల్ ప్రకారం ఎంపీ అయిన నాకు సమాచారం ఇవ్వకుండా ఎలా ప్రారంభిస్తారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకూడదని సంబంధిత అధికారులను హెచ్చరించారు. అనంతరం ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం లో భాగంగా ఆత్మకూర్ మండల కేంద్రంగా జాతర మైదానం మినీ స్టేడియంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సాహించడమే ఈ ఖేల్ సంసద్ యొక్క ముఖ్య ఉదేశ్యం అని తెలిపారు. అనంతరం బిజెపి మున్సిపల్ రూరల్ మండల నాయకులు కౌన్సిలర్లు ఎంపీ డీకే అరుణమ్మ గారిని సన్మానించారు.నియోజకవర్గాల పెంపు జరుగుతున్న సందర్భంగా ఆత్మకూర్ ను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలను ఎంపీ డీకే అరుణమ్మ ని కలసిన ఆత్మకూర్ నియోజకవర్గ జీూజ నాయకులు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి , కొండయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి , మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్ , మండల సూరి , కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, అశ్విన్ కుమార్ , శివశంకర్ , జిందే శ్రీనివాసులు , కే ఆనంద, విష్ణువర్ధన్ రెడ్డి , బూత్ అధ్యక్షులు కార్యకర్తలు క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు.

## ప్రీమియర్ లీగ్ కు క్రికెట్ కిట్ పంపిణీ చేసిన చైర్మన్

**టీ మీడియా ఏప్రిల్ 10పెబ్బేరు :**
శుక్రవారం పెబ్బేరు పట్టణంలోతెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నుండి క్రికెట్ కిట్ల పంపిణీ కార్యక్రమం అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ 11 ఎడిషన్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పంపించిన క్రికెట్ కిట్లను మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా క్రీడాకారులకు పంపిణీ చేయడం జరిగింది క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనా రెడ్డి కి మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి షకీల్ రాములు యాదవ్ టి రాములు వినయ్ అసాద్ రాజు ఉత్తమ్ అశోక్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



## చలి వేంద్రం ప్రారంభించిన చైర్మన్

**టీ మీడియా, ఏప్రిల్ 10 ,పెబ్బేరు :**
శుక్రవారం పెబ్బేరు పట్టణంలో వేసవి ఎండలు మండిపోతున్న నేపథ్యంలో బాటసారుల ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్యులు పట్టణ వర్తక సంఘం కిరాణం అసోసియేషన్ ముందుకు రావడం అభినందనీయమని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలోని విద్యా బుక్ సెంటర్ ముందర ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వేసవి తాపం దృష్ట్యా పట్టణానికి వచ్చే ప్రయాణికులు బాటసారులకు ఇబ్బంది కలగకుండా చలి వేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన ఆర్యవైశ్య సంఘం వర్తక సంఘం ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు .పట్టణంలోని ఇతర సంఘాలు కూడా ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు హరి శంకర్ నాయుడు మన్యం పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు కిరాణం అసోసియేషన్ సభ్యులు స్థానిక నాయకులు షకీల్ బుర్రమోని రాములు యాదవ్ వినయ్ పాల్గొన్నారు.





## ప్రభుత్వ అధికారులపై ఫైర్ అయిన ఎంపి డీకే అరుణ

**టీ మీడియా ,ఏప్రిల్ 11 ,ఆత్మకూరు:**
ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో ఈరోజు పార్లమెంటు సభ్యురాలు డి.కే. అరుణ పర్యటన సందర్భంగా అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎంపీకి సమాచారం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులతో సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తారని ఆమె ప్రశ్నించారు.ఎంపీ అనుమతి లేకుండా, ప్రజాప్రతినిధిని పక్కనపెట్టి పనులు చేయడం ఏ విధానంలో వస్తుంది?" అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన కార్యక్రమాన్ని తనకు తెలియజేయకుండా నిర్వహించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డీకే అరుణమ్మ మాట్లాడుతూ, కేంద్రం నుంచి వచ్చే ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, కానీ కొందరు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోనై విధులను పక్కనపెడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు.అధికారులను హెచ్చరిస్తూ, "నా అధికారాలను వినియోగించి అవసరమైతే సస్పెండ్ చేయడానికైనా వెనుకాడను" అని కఠినంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో అన్ని కార్యక్రమాలు, నిధుల వినియోగం సంబంధిత వివరాలు ఎంపీ కార్యాలయానికి ముందుగానే తెలియజేయాలని ఆదేశించారు.ఇంకా, ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ వ్యాఖ్యలు చేయొద్దని సూచిస్తూ, కాంగ్రెస్ జూట మాటలు నమ్మకండి అని వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మరియు మండల నాయకులు బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.పర్యటనలో భాగంగా స్థానిక సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనులు, మౌలిక వసతుల పరిస్థితిపై సమీక్ష నిర్వహించి, త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలు తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు.

## వాగ్వివాదం మధ్య భూమి పూజ చేసిన ఎంపీ డీకే అరుణ

**టీ మీడియాద ఏప్రిల్ 11, ఆత్మకూర్:**
వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ.ఎంపీ డీకే అరుణ పర్యటన లో ఉద్రిక్తత.ఇటీవల అమరచింత మున్సిపాలిటీ లో కేంద్ర ప్రభుత్వం పథకం అమృత్ 2.0 భాగంగా నెల క్రింద అమరచింత పెద్ద చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వాకిటి శ్రీహరి. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టే పనులకు స్థానిక ఎంపీ డీకే అరుణ కు కనీస సమాచారం ఇవ్వకపోవడంతో నేడు భూమి పూజ చేసేందుకు వెళ్లిన ఎంపీ డీకే అరుణ. అడ్డుకునే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ శ్రేణులు. కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య తోపులాట. ఎంపీ డీకే అరుణ ను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకునే ప్రయత్నం చేయగా నిలువరించిన బీజేపీ శ్రేణులు. బీజేపీ, కాంగ్రెస్ శ్రేణుల మధ్య వాగ్వాదం, కాంగ్రెస్ శ్రేణుల నినాదాల మధ్య ఎంపీ డీకే అరుణ భూమి పూజా.అమర చింత పెద్ద చెరువు సుందరీకరణ పనులకు భూమి పూజ చేసిన ఎంపీ డీకే అరుణ. కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా మావే నని అబద్ధాలు చెప్పుకుంటు అహంకారంతో మంత్రి శ్రీహరి ఉన్నాడని అని ఎద్దేవా చేశారు. ఆత్మకూరు గద్వాల మధ్య వచ్చిన బ్రిడ్జిని నేను అడ్డుకుంటున్నానని అబద్ధాలు పుకార్లతో ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నాడని మంత్రి శ్రీహరి దమ్ముంటే ఆత్మకూర్ చౌరస్తాలోని తేల్చుకుందామని నేను ఏ విధంగా అడ్డుకున్నానో తెలియజెప్పాలని సవాలు విసిరారు. జూరాల ప్రాజెక్టు భద్రత కొరకు అక్కడ శాంక్షన్ అయిన బ్రిడ్జిని తీసుకొచ్చి ఇక్కడ కడుతున్నారని, ఆ బ్రిడ్జ్ ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వానికి మంత్రి శ్రీహరికి దమ్ముంటే ఆర్ అండ్ బి శాఖ అనుమతులతో ఇంకో బ్రిడ్జి తీసుకురావాలని సవాలు విసిరారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇందిరమ్మ ఇల్లు కడుతున్నారని, దానికి ఇందిరమ్మ పేరు పెట్టుకున్నారని, ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారని, ఈ ఇల్లు కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఇవ్వాలని సూచిస్తే, నిబంధనలు పక్కకు పెట్టి తమ కార్యకర్తలకి ఇస్తున్నారని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ అబద్ధపు మాటలు నమ్మవద్దని ఆత్మకూర్ విమర్శింత మండల ప్రజలను కోరారు.



GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
MEDIA
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

## ఐటీ ఎథిక్స్ కోడ్ 2021 ప్రకారం టీ మీడియా (తెలుగు డిజిటల్)

తెలియజేయునది ఏమనగా, డిజిటల్ మీడియా ప్రచురణకు సంబంధించి భారత ప్రభుత్వం నిర్దేశించిన Information Technology (Intermediary Guidelines and Digital Media Ethics Code) Rules, 2021 ప్రకారం మా సంస్థ వివరాలు క్రింద ఇవ్వబడినవి:

1. సంస్థ పేరు: టీ మీడియా (తెలుగు డిజిటల్)
2. GSTIN: 36FDKPS1308P1ZX
3. Google Analytics ID: UA-194163459-1
4. డొమైన్ ఐడి (యాజమాన్యానికి రుజువు):

DC7812B9B3101414BB98847D724E48B3A-IN

5. గ్రీవెన్స్ (పిర్యాదు విభాగం):
ఫోన్ నంబర్: 8919710365
: epaper@tmedia.net

ఈ సమాచారం నిజమైనదని మరియు అవసరమైనప్పుడు సంబంధిత అధికారులకు అందజేయబడుతుందని ఇక్కడ ధృవీకరించుచున్నాము.

తేదీ:...........
స్థలం:.........

అధికార ప్రతినిధి సంతకం: .......
పేరు: ......
పదవి: .......

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**టీ మీడియా ఏప్రిల్ 10పెబ్బేరు**
శుక్రవారం పెబ్బేరు మండలంలోని కంచిరావు పల్లి గ్రామంలో భూ సమేత చెన్న కేశవ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం లో ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించిన గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు తేదీ 29 నుండి ఉత్సవాలు 01న స్వామి రథోత్సవంతో మూడు రోజుల పాటు ఊళ్ళో జాతర జరుగుతుందని అన్నారు కావున భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.



## ఎంపీ డీకే అరుణకు వినతిపత్రం ఇచ్చిన జేఏసీ నాయకులు

**టీ మీడియా , ఏప్రిల్ 11, ఆత్మకూర్ :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పర్యటన లో భాగంగా పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకేఅరుణమ్మ ను కలిసి ఆత్మకూరు ను నియోజక వర్గశీ గా చెయ్యాలని , ఆత్మకూరు లో ఉన్న పరిస్థితులను, కార్యాలయాలను, రహదారులు అన్ని కూడా అనుకూలంగా ఉన్నందున్న మాకు అవకాశం ఇవ్వాలని కోరరూ.డి లిమిటేషన్ కమిటీ మీటింగ్ జరిగిన తర్వాత ప్రస్తావిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



# హెచ్ఐవీ రక్తం ఎక్కించిన ఘటనలో విషాదం

## బాధిత యువతి ఆత్మహత్య




**టి మీడియా, ఏప్రిల్ 10,మేడ్చల్ :**
జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్? పరిధిలో గత నెల పెళ్లికి నిరాకరించింది. దీంతో యువతికి హెచ్?ఐవీ రక్తాన్ని యువకుడు ఎక్కించాడు. వివరాల్లోకి వెళితే,అసలేమైందంటే : పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జనగామ జిల్లాకు చెందిన ఓ యువకుడి (24) కుటుంబం గత పాతికేళ్లగా హైదరాబాద్?లో నివాసం ఉంటోంది. అతడు ట్రాన్స్??పోర్ట్? సూపర్?వైజర్?గా ఉద్యోగం చేస్తున్నాడు. అయితే అతడి తల్లిదండ్రులిద్దరికీ హెచ్?ఐవీ పాజిటివ్? ఉంది. కొన్నేళ్ల క్రితమే తండ్రి చనిపోయాడు. కాగా అతడు తన ఇంటికి దగ్గరిలో నివాసం ఉంటున్న తన మరదలి(20)ని ఇష్టపడుతున్నాడు. ఆమె కూడా ఇతడి ప్రేమను అంగీకరించింది. పెద్దలు కూడా దీనిని సమ్మతించడంతో వారి ప్రేమ కొంత కాలంగా కొనసాగింది. ఇటీవల వారికి వివాహం జరిపేందుకు ఇంట్లో పెద్దలు సైతం సిద్ధమయ్యారు. అయితే యువతి తండ్రి ఆ యువకుడికి ఇటీవల రక్తపరీక్షలు నిర్వహించారు. కాగా అతడికి హెచ్?ఐవీ వ్యాధి ఉన్నట్లుగా వైద్యులు నిర్ధారించారు. దీంతో వారి వివాహం రద్దు చేసుకున్నారు.

**ఆమెకూ హెచ్ఐవీ ఉంటే తనతోనే వివాహం చేస్తారని**
చిన్ననాటి నుంచి ప్రేమించిన అమ్మాయి ఒక్కసారిగా దూరం పెట్టడంతో అతడు భరించలేకపోయాడు. ఎలా అయినా ఆమెను సొంతం చేసుకోవాలని ప్రయత్నాలు మొదలు పెట్టాడు. దీనిలో భాగంగానే అతడు ఓ పన్నాగం పన్నాడు. ఆమెకు హెచ్?ఐవీ పాజిటివ్? ఉంటే మరొకరికి ఇచ్చి వివాహం చేయలేరని భావించాడు. తాను ఒంటరిగా మిగిలిపోవడంతో తనతోనే వివాహం చేస్తారని ఊహల్లో తేలాడు. దీనిని ఉద్దేశించి పథకాన్ని రచించాడు. హెచ్?ఐవీ రక్తాన్ని ఎక్కిస్తే ఆమె కూడా వ్యాధిగ్రస్తురాలు అవుతుందని భావించాడు.

**బలవంతంగా రక్తం ఎక్కించి పరార్:**
తన పథకంలో భాగంగా గత నెల 11న సిరంజీని కొనుగోలు చేశాడు. అందులో తన రక్తాన్ని ఎక్కించాడు. సాయంత్రం సమయంలో యువతి ఇంటికి వెళ్లాడు. మరోసారి పెళ్లి ప్రతిపాదన తెచ్చాడు. అయితే వివాహానికి ఆమె నిరాకరించడంతో వాగ్వాదానికి దిగాడు. చివరిగా తనతో తీసుకువచ్చిన సిరంజీలోని రక్తాన్ని ఆమెకు బలవంతంగా ఎక్కించాడు. ఆపై పరారయ్యాడు. దీంతో బాధితురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కాగా నేడు యువతి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో యువతి ఇంట్లో విషాదఛాయలు అలముకున్నాయి. నిందితుడిని కఠినంగా శిక్షించాలని యువతి కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

### ఆత్మహత్య పరిష్కారం కాదు

జీవితమన్నాక ఏదో ఓ సందర్భంలో సమస్యలు రావడం సహజమని నిపుణులు అంటున్నారు. సరైన రీతిలో ఆలోచిస్తే సమస్యలకు పరిష్కారమార్గాలు అనేకం లభిస్తాయని చెబుతున్నారు. మీకు ఆత్మహత్యకు సంబంధించిన ఆలోచనలు వచ్చినా, తీవ్ర ఒత్తిడిలో ఉన్నా, మీ సమస్యను ఎవరితోనైనా పంచుకోవాలని అనుకుంటున్నా, మీకు సహకరించేందుకు హెల్ప్?లైన్ సెంటర్లు సిద్ధంగా ఉన్నాయి. మన తోటి వారు కష్టాల్లో ఉండి ఆత్మహత్యలకు పాల్పడేందుకు సిద్ధపడుతున్నా వీరిని సంప్రదించవచ్చు. ఇలాంటి సమస్యలనుంచి ధైర్యం చెప్పేందుకు స్నేహ ఫౌండేషన్ - 04424640050 (24ఞ7 అందుబాటులో ఉంటుంది) లేదా టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ హెల్ప్‌లైన్ - 9152987821కి సంప్రదించవచ్చు. వీరు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 8 నుండి రాత్రి 10 గంటల వరకు అందుబాటులో ఉంటారు. వారిని సంప్రదించి మీ సమస్యలను వివరించవచ్చు. తద్వారా తగిన పరిష్కారమార్గాలను పొందవచ్చు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- సీఐ అశోక్ రెడ్డి



**టి మీడియా, ఏప్రిల్ 10, అశ్వాపురం:**
మండల పోలీస్ శాఖ యువత ఆరోగ్యం, భద్రత మరియు భవిష్యత్తును కాపాడటానికి గంజాయి వినియోగం మరియు అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడానికి కట్టుబడి ఉంది. డ్రగ్స్ దుర్వినియోగం ఒక తీవ్రమైన సామాజిక సమస్య. ఇది నిశ్శబ్దంగా యువత జీవితాలను నాశనం చేస్తూ కుటుంబాలను బలహీనపరుస్తుంది మరియు వ్యక్తులను నేరాల వైపు నడిపిస్తుంది. మన మండల ప్రజలకు సురక్షితమైన, డ్రగ్స్ రహిత వాతావరణాన్ని కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యాలలో ఒకటి.గంజాయి లాంటి మహమ్మారి నుండి మన ఉరిని, యువత భవిష్యత్తుని కాపాడేందుకు గంజాయి వినియోగం లాంటి కార్యకలాపాలను గుర్తించి పూర్తిగా అరికట్టడానికి ప్రజల సహకారం ఎంతో అవసరం. బాధ్యత గల పౌరులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు మరియు ప్రజాప్రతినిధులు సమాజాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషించగలరు. అందువల్ల అశ్వాపురం మండల పోలీస్ శాఖ ప్రజలందరినీ గంజాయి వినియోగదారులు లేదా సరఫరా చేసే వ్యక్తుల గురించి విశ్వసనీయ సమాచారం అందించాలని కోరుతోంది. పోలీసులకు చర్యలు తీసుకునేందుకు ఉపయోగపడే సమాచారాన్ని అందించిన వారికి ?మంచి బహుమతి ఇవ్వబడుతుంది. సమాచారం ఇచ్చే వ్యక్తి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.ప్రజలు తమ సమాచారం ఈ ప్రత్యేక మొబైల్ నంబర్ ద్వారా అందించవచ్చు: ?87126 82093 ఒ.మీ చిన్న సమాచారం ఒక పెద్ద మార్పును తీసుకురాగలదు. మన యువతను కలిసి అశ్వాపురం మండలాన్ని పూర్తిగా డ్రగ్స్ రహిత మండలంగా కాపాడుకుందాం మార్చుకుందాం.



# పేదల సంక్షేమంలో రాజీ లేదు

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**టి మీడియా, ఏప్రిల్ 10, నేలకొండపల్లి:**
ఆర్థిక పరిస్థితులు క్లిష్టమైన పేదల సంక్షేమంలో ఎలాంటి రాజీ లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.ముందుగా నేలకొండపల్లిలో 34 లక్షలతో చేపట్టిన సింగారెడ్డిపాలెం టి.జి.ఎస్.డబ్ల్యు. ఆర్.ఎస్. బాలికల జూనియర్ కళాశాల భవన మరమ్మతు, మౌలిక వసతి పనులకు, నాచేపల్లి గ్రామం ఎస్సీకాలనీలో 23 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, నేలకొండపల్లి తహసిల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన (27) మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను, (132) మందికి మొత్తం 45 లక్షల 66 వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి ప్రజల దీవెనెలతో ఉన్న ప్రజా ప్రభుత్వంలో పేదల వైద్యం, ఆరోగ్యానికి పెద్దపీట వేయడమే కాకుండా పేదలకు అండగా ఉండేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ల సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల సంక్షేమం కోసం ఎటువంటి రాజీ లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఏప్రిల్ నెలాఖరు లేదా మే మొదటి వారంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని మంత్రి తెలిపారు. అర్హులైన నిరుపేదలందరికి ఇండ్లు అందిస్తామని మంత్రి అన్నారు. 10 సంవత్సరాలలో ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తూ నిరుపేదలకు ఇండ్లు అందిస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్యానికి ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని మంత్రి తెలిపారు.నాచేపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో 23 లక్షలతో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, ప్రజల ఆశీస్సులతో వచ్చిన ప్రభుత్వం గత 2 సంవత్సరాలు 3 నెలల్లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదల కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. నాచేపల్లి గ్రామంలో 2 కోట్ల 69 లక్షలతో సంక్షేమ పనులు చేపట్టామని చెప్పారు. రైతులను బలోపేతం చేయడమే లక్ష్యంగా రైతు భరోసా అమలు, 25 లక్షల మందికి 2 లక్షలవరకు రుణమాఫీ చేశామని, రైతులకు మద్దతు ధరతో పాటు సన్న బియ్యంకు బోనస్ ఇచ్చినట్టు వెల్లడించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆర్థిక సహాయం జాగ్రత్తగా వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ, సర్పంచ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికులకి అండగా నిలుస్తాం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**టి మీడియా, ఏప్రిల్ 10, మునుగోడు:**
చేనేత కార్మికుల ఆత్మ గౌరవానికి అండగా నిలిచి వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వెంటనే ఉంటానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో చేనేత కార్మికులకు రుణమాఫీ చెక్కుల పంపిణీ చేసి మాట్లాడారు. నేతన్నల బీమా పథకం కింద 7 మందికి రూ.35 లక్షల విలువైన చెక్కులు అందజేయగా, చేనేత రుణమాఫీ పథకం కింద 141 మంది నేతన్నలకు రూ.1 కోటి 10 లక్షల 75 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.చిన్ననాటి నుంచే చేనేత కార్మికుల కష్టాలు తెలుసునని, తమ గ్రామంలో చేనేత కుటుంబాలతో కలిసి జీవించామని తెలిపారు. టెక్నాలజీ పెరుగుదలతో మరమగ్గాలు రావడంతో నేతన్నల పరిస్థితి మరింత దిగజారిందని అన్నారు.నాగరిక ప్రపంచంలో ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది నేతన్నలేనని, కానీ బట్టలు నేస్తున్న వారి జీవితం మాత్రం కష్టాల్లోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.నేతన్నల సమస్యలపై ప్రత్యేకంగా అధ్యయనం చేసి నివేదిక తయారు చేసి వారితో కలిసి ముఖ్యమంత్రిని కలుస్తానని హామీ ఇచ్చారు.పేదరికంలో ఉన్న చేనేత కార్మికులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.ప్రజా ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకుంటుందని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తాను వారి వెంట ఉంటానని స్పష్టం చేశారు. గట్టుప్పల్ మండల ఏర్పాటు తన రాజీనామా ఫలితమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# హర్మూజ్‌పై ఇరాన్ కొత్త ప్లాన్

(మొదటి పేజీ తరువాయి...)
సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ కీలక ప్రకటన చేశారు. జలసంధి నిర్వహణను కొత్త దశకు తీసుకెళ్తామని ప్రకటిస్తూ, ఇకపై అనుసరించే విధానం మరింత వ్యూహాత్మకంగా, కఠినంగా ఉంటుందని సంకేతాలు ఇచ్చారు.

దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ఖమేనీ, పశ్చిమాసియా యుద్ధంలో ఇరాన్ విజయం సాధించిందని పేర్కొన్నారు. ప్రజలు, సైన్యం చూపిన ధైర్యసాహసాల వల్లే ఈ విజయమని అన్నారు. అయితే, తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి చేరలేదని స్పష్టం చేశారు.

**పరిహారం కూడా డిమాండ్ చేస్తాం**
అమెరికా- ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ అమల్లో ఉన్నప్పటికీ, ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇస్లామాబాద్‌లో జరగబోయే చర్చల్లో హర్మూజ్ జలసంధిపై మరింత నియంత్రణ కోరనున్నట్లు ఖమేనీ వెల్లడించారు. యుద్ధంలో జరిగిన నష్టాలకు పరిహారం కూడా డిమాండ్ చేస్తామని తెలిపారు. దాడుల్లో ప్రాణాలు కోల్పోయినవారికి న్యాయం చేయాలని, బాధితులకు పరిహారం ఇవ్వాలని అమెరికా-ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ఇరాన్ యుద్ధాన్ని కోరుకోవడం లేదని ఖమేనీ స్పష్టం చేశారు. కానీ తమ హక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోమని హెచ్చరించారు. అవసరమైతే ప్రతీకారం తీసుకోవడంలో వెనుకాడబోమని అన్నారు. ఇదే సమయంలో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే వీధుల్లోకి వచ్చి దేశానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

ఇక మరోవైపు, కాల్పుల విరమణ అమలులో ఉన్నప్పటికీ దాడుల ఆరోపణలు పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేస్తున్నాయి. కువైట్ తన దేశంలోని కీలక సదుపాయాలపై డ్రోన్ దాడులు జరిగాయని ఆరోపించింది. ఈ దాడులకు ఇరాన్ లేదా దాని అనుబంధ బలగాలే కారణమని అనుమానం వ్యక్తం చేసింది. అదే సమయంలో సౌదీ అరేబియాలోని కీలకమైన ఈస్ట్-వెస్ట్ చమురు పైప్‌లైన్‌పై కూడా దాడి జరిగినట్లు సమాచారం. ఈ పైప్‌లైన్ ఎర్ర సముద్రం గుండా చమురు రవాణా చేసే కీలక మార్గంగా భావించబడుతుంది. హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు ఉన్న సమయంలో ఈ పైప్‌లైన్‌పై దాడి జరగడం ప్రపంచ చమురు సరఫరాపై ఆందోళనలను పెంచుతోంది.

**విఘాతం కలిగించడానికే చర్యలు**
అయితే ఈ ఆరోపణలను ఇరాన్ ఖండించింది. కువైట్, సౌదీ అరేబియాపై జరిగిన దాడులతో తమకు ఎలాంటి సంబంధం లేదని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ స్పష్టం చేసింది. ఒకవేళ ఈ దాడులు జరిగి ఉంటే.. అవి అమెరికా లేదా ఇజ్రాయెల్ కుట్ర అయి ఉండొచ్చని ఆరోపించింది. ఇస్లామాబాద్‌లో జరగబోయే చర్చలకు విఘాతం కలిగించడానికే ఈ చర్యలు జరుగుతున్నాయని పేర్కొంది. ఇదిలా ఉండగా, ఇరాన్‌లో ప్రముఖ రాజకీయ నాయకుడు కమాల్ ఖర్రాజీ మరణం కూడా కలకలం రేపుతోంది. ఇటీవల టెహ్రాన్‌లో జరిగిన దాడిలో గాయపడి చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. ఖర్రాజీ గతంలో విదేశాంగ మంత్రిగా పనిచేయడంతో పాటు వ్యూహాత్మక విదేశాంగ మండలికి అధిపతిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆయన మరణం ఇరాన్ రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.మొత్తంగా చూస్తే, కాల్పుల విరమణ ఉన్నప్పటికీ పశ్చిమాసియాలో పరిస్థితులు ఇంకా అస్థిరంగానే ఉన్నాయి. హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కొత్త వ్యూహం, కువైట్-సౌదీ ఆరోపణలు, ఇరాన్ ఖండనలు అన్నీ ఇవన్నీ ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింత పెంచుతున్నాయి. ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన ఈ ప్రాంతంలో పరిస్థితులు ఎలా మారతాయన్నదే ఇప్పుడు అంతర్జాతీయంగా ఆసక్తికరంగా మారింది.

# ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

- డీఏ పెంచుతున్నట్లు ప్రకటన

**టి మీడియా, ఏప్రిల్ 10,హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఉద్యోగుల డీఏను 2.1 శాతం పెంచుతున్నట్లు శుక్రవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. పెరిగిన డీఏ ఈ ఏడాది జనవరి నుంచే అమలు అవుతుందని స్పష్టం చేశారు.రూ.2.82 కోట్ల అదనపు భారం : ఇంతకు ముందు ఆర్టీసీ ఉద్యోగులకు 50.7 శాతం డీఏ ఉండగా, తాజా పెంపుతో అది 52.8 శాతానికి పెరిగింది. దీంతో పెరిగిన డీఏ ద్వారా ఆర్టీసీ సంస్థపై ప్రతి నెలా రూ.2.82 కోట్ల అదనపు భారం పడనుంది. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు పెరిగిన డీఏను వరుసగా మూడు నెలలకు ఒక్కో నెలలో సప్లిమెంటరీ బిల్స్ ద్వారా? ప్రభుత్వం ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయనుంది. గత సంవత్సరం (2025) జులైలో డీఏను 2.1 శాతం పెంచిన సంగతి తెలిసిందే. అప్పుడు 48.6 శాతం నుంచి 50.7 శాతానికి పెంచారు.అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి : డీఏ పెంపు సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని సూచించారు.



**ఉద్యోగులకు రూ. కోటి ప్రమాద బీమా**
తమ ఉద్యోగులకు రూ.కోటి ప్రమాద బీమా పథకాన్ని అమలు ఆర్టీసీ చేస్తోంది. ఉద్యోగుల సామాజిక భద్రతను మరింత మెరుగు పరిచేందుకు సహజ మరణానికి యూనియన్ బ్యాంక్? ఆఫ్? ఇండియా ద్వారా రూ.10 లక్షల బీమా కల్పించనున్నట్లు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలతుందని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ)లో సాలరీ అకౌంట్? ఉన్న ఉద్యోగులకు ఈ బీమా వర్తిస్తుంది. ఈ నిర్ణయంతో సంస్థలో పనిచేస్తున్న దాదాపు 38 వేలకు పైగా ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందని ఎండీ తెలిపారు.

**ఏ క్షణంలోనైనా సమ్మె**
ఈనెల 23 తర్వాత ఏ క్షణంలోనైనా సమ్మెకు వెళ్లే అవకాశం ఉందని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న, వైస్ ఛైర్మన్? థామస్ రెడ్డిలు గురువారం తెలిపారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్?లోని కార్మిక శాఖ కార్యాలయంలో లేబర్ డిపార్ట్?మెంట్ అధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశం అయ్యి పలు సమస్యలపై చర్చించారు. దీనికి ఆర్టీసీ అధికారులు హాజరు కాకపోవడంతో పూర్తిస్థాయిలో చర్చ జరగలేదని జేఏసీ నేతలు చెప్పారు.ఈనెల 13వ తేదీన మరోసారి లేబర్ కమిషనర్, ఆర్టీసీ యాజమాన్యంతో చర్చలు ఉంటాయని ఆ తర్వాత సమ్మెపై పూర్తిస్థాయిలో స్పష్టత వస్తుందని ఐక్య కార్యాచరణ సమితి నేతలు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, యాజమాన్యం కలిసి కార్మికుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

# డిజిటల్‌తో అంగన్‌వాడీ సేవల మెరుగుదల

- త్వరలోనే 15 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
- స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క

**టి మీడియా, ఏప్రిల్ 10,భద్రాద్రి కొత్తగూడెం:**
జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం ప్రారంభోత్సవం, అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంగన్‌వాడీ సిబ్బంది సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వేతనాల పెంపు అంశాన్ని పరిశీలిస్తున్నామని, త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. అదేవిధంగా సుమారు 15 వేల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. అంగన్‌వాడీ టీచర్లకు కేంద్ర ప్రభుత్వం కేవలం ?2,800 మాత్రమే అందిస్తోందని, మిగతా భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. జీతభత్యాల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తున్నామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పోషకాహార లోపం లేని జిల్లా, బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.అనంతరం మంత్రి చేతుల మీదుగా అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత, జిల్లా అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.






# చిరుత సంచారం.. భయాందోళనలో గ్రామస్థులు

**టి మీడియా, ఏప్రిల్ 10, జోగులాంబ గద్వాల :**
జిల్లాలో మూడు నెలలుగా కలవరపెడుతున్న చిరుత సంచారం సీసీ ఫుటేజ్‌లో జాడ తెలిసింది . జిల్లాలోని మల్దకల్ మండలంలో చిరుత సంచరిస్తున్నట్లు ఫారెస్టు అధికారులు గుర్తించారు. మండలంలోని పలు గ్రామాల్లో మూగ జీవాలపై గుర్తు తెలియని జంతువు దాడి చేసి చంపేస్తుంది. దీనిపై ఆందోళన చెందిన రైతులు జిల్లా అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.తాజాగా నేతువానిపల్లి గ్రామంలో చిరుత సంచరిస్తున్నట్లు స్థానికులు అనుమానించడంతోచిరుత కదలికలను గమనించేందుకు అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఈ మేరకు అటవీశాఖ అధికారులు గురువారం నేతువానిపల్లి అటవీ ప్రదేశంలో ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. చనిపోయిన ఓ మూగ జీవిని అటవీలో వేసి సీసీ కెమెరాల నిఘాలో పర్యవేక్షించారు. మూగజీవిని చిరుత పులి దాడి చేస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయింది. ఇప్పటి వరకు గ్రామ శివారులో 8 జంతువులు చిరుత దాడిలో మృతి చెందాయి.చిరుతను బందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడ ఎప్పుడు ఏవిధంగా దాడిచేస్తుందోనంటూ స్థానికులు ప్రతి నిత్యం భయంతో బెంబెలెత్తిపోతున్నారు. శుక్రవారం అటవీప్రాంతంలో అధికారులు పర్యటించి మరో సారి చిరుత కదలికలపై నిఘా పెట్టారు.

